క్లుప్తంగా

నేత్రదానం

రామగిరి(నల్లగొండ) : మృతి చెందిన మహిళ నుంచి లయన్స్ క్లబ్ ఐ డోనేషన్ సెంటర్ వారు సోమవారం నేత్రాలను సేకరించారు. తిప్పర్తి మండలం మల్లేపల్లివారిగూడెంకు చెందిన బండారి నాగమహేశ్వరి మృతిచెందింది. స్థానికుల ద్వారా కుటుంబ సభ్యులను సంప్రదించిన ఐడోనేషన్ సభ్యులు మృతురాలి నుంచి కార్నియాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఐ డోనేషన్ సెంటర్ కౌన్సిలర్ చంద్రశేఖర్, టెక్నీషియన్ జానీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్, మేనేజర్ డాక్టర్ పుల్లారావు, చైర్మన్ కేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలోని ప్రసిద్ధ శ్రీపార్వతిశంభులింగేశ్వర దేవాలయ నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించే ఆంజనేయ ప్రభల ఊరేగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానించారు. సోమవారం తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానం అందించారు. అనంతరం ఆలయ నవరాత్రోత్సవాల కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్, నాయకులు భూపతి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పెరుమాండ్ల నరేశ్, చిట్టిప్రోలు సుధాకర్, పుల్లూరి దేవేందర్, గుండ్లపల్లి శంకర్, నాగరాజు, కడారి అంజయ్య పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామ సమీపంలోని మూసి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఆర్ఐ భవాని తన సిబ్బందితో వెళ్లి పట్టుకొని ట్రాక్టర్ల తాళం చేతులు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా మూసీలో మరికొన్ని ట్రాక్టర్లు ఉన్నాయనే సమాచారంతో ఆ సిబ్బంది అక్కడికి వెళ్లారు. దీంతో ఆ ట్రాక్టర్ల యజమానులు మరో తాళంతో ట్రాక్టర్లను తీసుకొని వెళ్లారు. వాగులో మొత్తం సుమారు 25 ట్రాక్టర్లు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై మండల తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావుకు తెలియజేయగా ట్రాక్టర్లు ఈ విషయాన్ని స్థానిక ఎస్ఐ క్రాంతికుమార్‌కు ఆ ట్రాక్టర్లను సీజ్ చేయాలని ఆదేశించారు. గ్రామంలో పోలీస్ పెకిటింగ్ కొనసాగుతున్నప్పటికి ఇసుక అక్రమంగా ఏలా సాగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

భీమారంలో కంటి వైద్యశిబిరం



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో సోమవారం స్థానిక క్రీస్తు మహిమ చర్చి వారి ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దృష్టిలోప సమస్య ఉన్న 200మందికి లయన్స్ ఆస్పత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన 50 మందిని గుర్తించి సూర్యాపేట ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు బంగారు స్వాతి, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు జానయ్య, చర్చి కమిటీ సభ్యులు కడెం ప్రభాకర్, కడెం పాలు, తేజ, లత, మాధురి, హాస్పటల్ సిబ్బంది ఈశ్వర్, వీరేంద్రచారి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు పద్మారెడ్డికి నివాళి



పద్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కట్టంగూర్ : మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు గోదల పద్మారెడ్డి 33వ వర్ధంతిని కుటుంబ సభ్యులు సోమవారం ఆ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పద్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదల అరుంధతివెంకట్‌రెడ్డి, కుంభం తారకమ్మ, కొండి యాదవరెడ్డి, గోదల కృష్ణారెడ్డి, గద్దపాటి లచ్చమ్మ, గజ్జి నర్సింహ్మ, నంద్యాల శేఖర్‌రెడ్డి, భిక్షంరెడ్డి, యాదయ్య, గద్దపాటి రాములు, గోదల వరమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి

- డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు
- రాత్రి వేళలో రహదారులపై పెట్రోలింగ్
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



కనగల్ పోలీస్‌స్టేషన్

కనగల్ : రోజు రోజుకు వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగిపోతున్నాయి. ప్రతి పనికి బయటికి రావాలంటే ఏదో వాహనం వాడాల్సిందే. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే మేలే. కానీ ఇష్టారాజ్యంగా అతివేగంగా వాహనాలను నపడటంతో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించాలనే లక్ష్యంతో ఆటంకం లేని సురక్షిత వాహన ప్రయాణం చేసే దిశగా పోలీసు యంత్రాంగం కృషిచేస్తున్నారు. గ్రామాల వారీగా పోలీసులు పెట్రోలింగ్‌లు, బ్లూకోర్టు కానిస్టేబుళ్ల పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.

ప్రమాదాలకు నివారణకు చర్యలు

జిల్లా కేంద్రం నుంచి కనగల్ మండలం మీదుగా సాగర్ రోడ్డు, దేవరకొండ ప్రధాన రహదారుల్లో నిత్యం వేలాది వాహనాలు రద్దీగా వెళ్తుంటాయి. ఈ ప్రాంతాల్లో నిత్యం కనగల్ పోలీసులు పర్యవేక్షించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పాటు వందలాది ఇసుక ట్రాక్టర్లు సాగర్, దేవరకొండ రోడ్లపై జిల్లా కేంద్రానికి వస్తుంటాయి. దీంతో ప్రమాదాలు జరగకుండా సాండ్ టాక్స్ ట్రాక్టర్ల ఓనర్లతో పాటు డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు పోలీసులకు అవగాహన కల్పిస్తు హెచ్చరిస్తున్నారు. ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నిత్యం భక్తులతో కిక్కిరిసి పోతుండటంతో ప్రతి మంగళవారం, ఆదివారం భక్తుల రద్దీ దృష్ట్యా ఐదు గురు పోలీసుల పర్యవేక్షణలో ట్రాఫిక్‌తో పాటు ప్రమాదాలు జరగకుండా చూసుకుంటున్నారు.

పలు సూచనలు

హెల్మెట్ తప్పనిసరి..

వాహనదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణించిన వాహనాలే ఎక్కువ శాతం ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నాయి. ప్రాణాలను కాపాడటంలో హెల్మెట్ ముఖ్య పాత్ర పోషిస్తుందని పోలీసులు పేర్కొంటున్నారు. వెంట్రుకలు ఊడిపోతాయి. అని క్రాప్ చెడిపోతుందని, ముఖం కనపడాలని చాలా మంది యువకులు హెల్మెట్ ధరించడం లేదు. అంతేగాక వాహనాలను మితిమీరిన వేగంతో నడపడంతో అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించడంతో పాటు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురుతో ప్రయాణించడం ప్రమాదాలకు కారణమవుతున్నట్లు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో తప్పనిసరి అయితే మాత్రమే ప్రయాణించాలని పోలీసులు తెలియజేస్తున్నారు.

నిత్యం తనిఖీలు చేస్తున్నాం



మండలంలోని ప్రధాన రహదారులు సాగర్ రోడ్డు, దేవరకొండ రోడ్డులో వాహనాలు అతివేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నాం. నిత్యం తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని వాహనాలపై జరిమానా విధిస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నాం. మైనర్‌లు ద్విచక్ర వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేస్తాం. ఇసుక ట్రాక్టర్లకు అనుమతి ఉండాలని, లౌడ్ స్పీకర్లు పెట్టి వాహనాలు నడపవద్దన్నారు.

– ఎస్ఐ పి. విష్ణుమూర్తి, కనగల్

తైక్వాండోలో సత్తా చాటిన విద్యార్థినులు



పతకాలు అందుకున్న విద్యార్థినులతో కోచ్ అంబటి ప్రణీత్

మునుగోడు : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటారు. ఈ నెల 1, 2 తేదీల్లో హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన 13వ ఓపెన్ రాష్ట్ర స్థాయి తై క్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి 2 బంగారు పతకాలు, 4 సిల్వర్, మరో 2 కాంస్య పతకాలు సాధించినట్లు తైక్వాండో కోచ్ అంబటి ప్రణీత్ సోమవారం తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.ప్రవీణ్ కుమార్, ది తైక్వాండో అసోసియేషన్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డీ యూనస్ కమల్‌లు అభినందించారు.

రోబోటిక్స్ ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల : హైదరాబాద్‌లోని శిల్పారామంలో సోహాన్ అకాడమి ఏర్పాటు చేసిన రోబోటిక్స్ పదర్శనలో చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కోణం శ్రీను పర్యవేక్షణలో తొమ్మిదోవ తరగతి విద్యార్థి కె. అశ్విత్, ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం.సంకీర్తనలు ప్రదర్శించిన «స్మార్ట్ సిటీ» ఎగ్జిబిట్ సందర్శకుల ప్రశంసలు అందుకుంది. వీరి ప్రదర్శన గ్రాండ్ మాస్టర్ ఛాలెంజ్‌ను పూర్తి చేసి విజేతలుగా నిలిచింది. దీంతో విద్యార్థులకు నిర్వహకులు సోహాన్ అకాడమీ వ్యవస్థాపకుడు కోమరగిరి సహదేవ్ ట్రోఫీని శనివారం అందజేశారు. దీంతో సోమవారం చిట్యాలలోని ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రతిభ చూపిన విద్యార్థులు అశ్విత్, సంకీర్తనను ఆ పాఠశాల హెచ్ఎం గోగికార్ మాధవి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుకరాజు శ్రీనివాస్, పద్మజ, ఇందిరా, కవిత, సైదులు, ప్రసన్న, శంకర్, సాధీక్, జానకి, సౌమ్య, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి



నార్కట్‌పల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న లింగమూర్తి

నార్కట్‌పల్లి : విద్యార్థులు పట్టుదలతో చదివి పరీక్షలో మంచి మార్కులు సాధించాలని ప్రముఖ కవి, రచయిత సిలివేరు లింగమూర్తి అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో క్రమ శిక్షణ అనేది ఎంతో అవసరం అన్నారు. గతంలో మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా వందశాతం మార్కులను సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ ఇస్మాయిల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

స్ఫూర్తి జూనియర్ కళాశాలలో..

స్థానిక స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు సోమవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి కళాశాల ప్రధానాచార్యులు సాగి శైలేంద్రకుమార్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వతేది నుంచి నిర్వహించనున్న ఇంటర్ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధసాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవహార్త ముద్దం నర్సింహ్మాగౌడ్, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల నాగరాజు, మల్లేష్, సత్తయ్య, శ్రీశైలం, అధ్యపకులు బ్రహ్మచారి, శ్వేత, గణేష్, సంధ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నగదు అందజేస్తున్న కపుల్స్ క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ : పట్టణానికి చెందిన సల్ల శ్రావణి కుమారుడ నవనీత్ తిల్లి అనే వ్యాధితో బాధపడుతున్నాడు. రోడ్డు మీద చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి వైద్య ఖర్చుల కోసం స్థానిక వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో బహ్మదేవర వేణు రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షుడు తేలకుంట్ల రాజు, ప్రతినిధులు కందగట్ల బాలాజీ, శ్రీకాకుళ వెంకన్న, గుండా గోపీ, దేవరశెట్టి తస్యనారాయణ , గుండా నరేందర్, ఉప్పల సంతోశ్, బండారు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ, ఈదమ్మ దేవాలయాలకు విరాళం



కల్మెర మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ప్రసన్నరాజ్

కట్టంగూర్ : వడ్డెర కులస్తుల ఆరాధ్య దైవమైన ఈదమ్మ, వడ్డె మైసమ్మ పండుగను మండలంలోని కల్మెర గ్రామస్తులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా నిర్మించిన ఈదమ్మ దేవాలయానికి రూ.20వేలు విరాళంగా అందజేశారు. అనంతరం మండలంలోని ఇస్మాయిల్‌పల్లి మాజీ సర్పంచ్ పులిగిళ్ల అంజయ్య తల్లి మారమ్మ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, నూక సైదులు, గుండల మల్లేష్, మేకల రమేష్, నిమ్మనగోటి శివ, వడ్డెర సంఘం అధ్యక్షుడు కుంచం సంపత్, ప్రధాన కార్యదర్శి రూపని వెంకటయ్య, వరికుప్పల రామచంద్రయ్య, కుంచం వెంకటయ్య, పాదూరి ప్రవీణ్‌రెడ్డి, గద్దపాటి యాదగిరి ఉన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

శాలిగౌరారం : వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రతీ గ్రామంలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనే గ్రామాల్లో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను తయారు చేసుకొని తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా మొక్కల పెంపకంపై దృష్టి సారించాలన్నారు. అందుకోసం సరిపడా నీటిని అందించాలని, మొలకెత్తిన మొక్కలను సంరక్షించేందుకు షేడ్‌నెట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ పద్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



చిట్యాల : ఉరుమడ్లలో ప్రజా సమస్యలపై సర్వే చేస్తున్న సీపీఎం నాయకులు

చిట్యాల: ఉరుమడ్ల గ్రామంలో ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలను, ఇందిరమ్మ ఇల్లుకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై చేపట్టిన సర్వే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి బెలిజ యాదయ్య, నాయకులు లింగయ్య, శ్రీను, వెంకటేష్, నర్సమ్మ, మారమ్మ, సునిత, రేణుక ఉనారు.

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో ఇళ్ల స్థలాలను నిరుపేదలకు అందజేయాలని అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆయన అంతంపేట గ్రామంలో ఇళ్ల స్థలాలను పరిశీలించారు. అనంతరం పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 1998లో ఇళ్ల స్థలాలను సర్వే నెంబర్ 6/ఉ. 5.02 ఎకరాలు 150 మందికి అధికారులు పట్టాలిచ్చి స్థలం చూపించారు. కానీ ఆ భూమిని తిరిగి తీసుకునేందుకు అధికారుల యత్నం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, కార్యదర్శి తులసి సైదులు, వెంకట్ రెడ్డి, యాదయ్య, నరసింహ, పాల్గొన్నారు.

అశోక్ మృతి సీపీఎంకు తీరని లోటు

నల్లగొండ టౌన్ : 20వ వార్డు సీపీఎం శాఖ సభ్యుడు కొత్త అశోక్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. భవన నిర్మాణ పనులలో భాగంగా ప్లంబర్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన అశోక్ మృతదేహానికి ఆయన సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అశోక్ తన పని తాను చేసుకుంటూ ప్రజా సమస్యలపై, కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై కృషి చేసేవాడన్నారు. నివాళులర్పించిన వారిలో ఎండీ సలీం, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాక లింగయ్య, గుండాల నరేశ్, అద్దంకి నరసింహ, సైదాచారి, సరోజ, ఆరుణ, మధుసూదన్ రెడ్డి, లింగమ్మ, మల్లయ్య, శంకర్, యాదయ్య, బసవయ్య, సైదులు, శ్రీనివాసాచారి, మహేష్, పాక లింగయ్యలు పాల్గొన్నారు.

నాగన్నగౌడ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న అన్నారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 40ఏళ్లుగా ఎంపీటీసీగా, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, పీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న నాగన్న గౌడ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి గౌరవం కల్పించాలని కోరారు. సమావేశంలో పేరిక వెంకటేశ్వర్లు, జమాలొద్దీన్, అన్వరుద్దీన్, భిక్షం, సుంకుశాల వెంకన్న, శంభి రెడ్డి, సహదేవ్, మహమూద్ పాల్గొన్నారు.

14న మందకృష్ణ మాదిగ పర్యటన

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలో ఈనెల 14 ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ పర్యటించనున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్‌లు తెలిపారు. సోమవారం నల్లగొండలోని అంబేద్కర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలనర్రాష్ట ప్రభుత్వంపై ఒత్తిడి తెవాలన్నారు. ఈనెల 4నుంచి 10వ తేదీ వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలని వారు మాదిగలకు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి ఈనెల 14న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా ప్రదర్శనకు ముఖ్య అతిథిగా మందకృష్ణ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదిగ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇరగి శ్రీశైలం, మేడి శంకర్ ,కొమిరి స్వామి, మాచర్ల సుదర్శన్ , ఎరసాని గోపాల్, కురుపాటి కమలమ్మ , కందుల మోహన్ , బొజ్జ దేవయ్య, చింత శివశంకర్ , కొత్త వెంకన్న యాదవ్, వంగూరి ప్రసాద్, మాచర్ల ప్రతాప్, మాసారం వెంకన్న, గాదె రాజు, నరేష్, కృష్ణలు పాల్గొన్నారు.



టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని ఎత్తుకొని సంబరాలు చేసుకుంటున్న ఉపాధ్యాయులు

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశం



శాలిగౌరారం : డెమోక్రటిక్ టీచర్స్‌ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా బి. వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఎన్నుకున్నట్లు వెంకటేశం సోమవారం విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం బి.వెంకటేశం మండలంలోని పెర్కకొండారం జెడ్పీఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. వెంకటేశం ఎన్నికపై డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సైదులు, యాదగిరిలతో పాటు ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

నల్లగొండ టౌన్ : ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కళాశాలల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ 9న నిర్వహించనున్న రాజ్యాధికార చైతన్య సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో యాదగిరి, యం.డి. రఫీ , సయ్యేద్, తాజోద్దీన్, సైదులు, పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషణ మాసోత్సవం

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రెండో, ఐదో అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం గర్భిణులు, చిన్నారులు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలను అంగన్‌వాడీ టీచర్లు అండాలు, ధనలక్ష్మి వివరించారు. అనంతరం గర్భిణులు, చిన్నారులు, కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పారిజాత, అంగన్‌వాడీ ఆయాలు లక్ష్మమ్మ, రేణుక పాల్గొన్నారు.

స్కౌట్ మాస్టర్ నరహరికి నివాళి



నరహరి మృతదేహం వద్ద జెండా ఉంచి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

నల్లగొండ టౌన్ : స్కౌట్స్ అండ్ గైడ్స్ మాజీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మొలకల నరహరి అంతిమ యాత్ర సోమవారం నిర్వహించారు. అంతకుముందు ఆయన ఇంటి వద్ద స్కౌట్ సైడ్ గైడ్స్ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు నివాళులర్పించారు. స్కౌట్ జెండా కప్పి మౌనం పాటించారు. జిల్లా నలుమూలల నుంచి ఆయన శిష్యులు స్కౌట్ బ్యాండ్‌లతో అంతిమ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణాలు అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఇంతియాజ్, అశోక్ సుందర్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పాఠాలు బోధించి.. అధికారులుగా వ్యవహరించి



తిప్పర్తి : మామిడాల జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు



చిట్యాల : వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో..

చిట్యాల : మండలంలోని వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ తోటి విద్యార్థులు పలు పాఠ్యాంశాలను బోధించారు. కాగా మరికొందరు విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి తనిఖీలను, పరిశీలనను చేసి అలరించారు. ఆనంతరం ప్రతిభ కనబర్చి అలరించిన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసలను ఆ స్కూల్ హెచ్ఎం బాణాల శ్రీనయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ : శివన్నగూడ జెడ్పీహెచ్ఎస్‌లో..

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ గ్రామం జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అదజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శారదా, ఉపాధ్యాయులు మధు, సుఖజీవన్‌రెడ్డి, అనురాధా, హేమలత, రఘువర్ధన్ రెడ్డి, సైదిరెడ్డి, యాదయ్య, శ్రీనయ్య, నర్సింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

తిప్పర్తి : మండలంలోని మామిడాల ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె. యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు, వెంకటేశ్వర్లు, సైదయ్య, ఖైరొద్దిన్, సురేందర్‌రెడ్డి , కొండయ్య పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యహారించి తొటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్, ఎం. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేతేపల్లి : తుంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..